క్లుప్తంగా

వైభవంగా చెన్నారాయుడి సేవ



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 101 చెన్నారాయుడు దైవాలతో సోమవారం సత్తుపల్లిలో అంగరంగ వైభవంగా సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారాయుడికి ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారంపూడి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ్‌తో పాటు సత్తుపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన నాగుల నాగేశ్వరరావు, చీపు గంగాధర్ జగదీష్, మరికంటి సత్యనారాయణ, కేఎల్‌వీ. శంకర్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

రహదారుల అభివృద్ధికి నిధులు

వైరా: నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.13.67 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. జూలూరుపాడు మండలంలోని చీపూరిగూడెం-సింగభూపాలం రోడ్డు నిర్మాణానికి రూ 2.40 కోట్లు, కారేపల్లి మండలం రొట్టమాకిరేవు-చీమలవారిగూడెం రోడ్డుకు రూ.2.95 కోట్లు, వైరా మండలం పాలడుగు-వల్లాపురం వరకు రూ.1.57 కోట్లు, ఏన్కూరు మండలం తూతుక్కలింగన్నపేట నుంచి కేసుపల్లి వరకు రూ.1.80 కోట్లు, కొణిజర్ల మండలం అన్నవరం-తుమ్మలపల్లి వరకు రూ.2.30 కోట్లు, కారేపల్లి మండలం కారేపల్లి-భల్లు నగర్‌తండాకు రూ.35 లక్షలు, వైరా మండలం సిరిపురం-తల్లాడ మండలం కుర్నవల్లి వరకు రూ 1.75 కోట్లు, ఏన్కూరు మండలం పైనంపల్లి తండా-పెద్దిన్ని కృష్ణయ్య బంజరకు రూ.60 లక్షలు మొత్తం 29 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి.

పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సంభాని

ముదిగొండ: మండలపరిధిలోని బాణాపురంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు మరికంటి వెంకయ్య దశదిన కార్యక్రమానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరై వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు ఆవుల అప్పిరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, మొక్క వెంకయ్య, మొక్క నరసింహారావు, సంజయ్‌నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఎం నాయకులు..



పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

బోనకల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని సీపీఎం నాయకులు పరామర్శించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, నాయకులు బందం శ్రీనివాసరావు, ఏసుపోగు బాబు, కోటేశ్వరరావు తదితరులున్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

వేంసూరు: ఎస్సీ వర్గీకరణ అమలుకు 'లక్షల డప్పులు.. వేల గొంతులు' పేరున ఈనెల 7న నిర్వహిస్తున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమ పోస్టర్లను సోమవారం ఎమ్మార్పీస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి బాలస్వామి, కలపాల ఏసు, కనకపూడి రవి, ఆరెంపుల సాంబయ్య, ప్రసాద్, కాటూరి దాసు, బొల్లిపోగు రాంబాబు, సాదు శరత్, శ్రీను, మేకల అఖిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏన్కూరు: చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ కోరారు. మండల కేంద్రంలో కార్యక్రమ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్ణకంటి మైసారావు, పూర్ణకంటి నాగరాజు, సీతారాములు, జూపాటి శ్రీనివాస్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మరింత సహకారం అందేలా..

ముచ్చవరంలో ఏర్పాటుకానున్న కో ఆపరేటివ్ సొసైటీ

- ఏడు గ్రామాలతో కొత్త పరపతి సంఘం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

కల్లూరురూరల్: కల్లూరు మండలంలో నూతనంగా ముచ్చవరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఏర్పాటు కానుంది. కల్లూరు సహకార పరపతి సంఘం నుండి విభజించి ముచ్చవరం సొసైటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు సంఘం ప్రతిపాదనల నివేదికను జిల్లా సహకార సంఘం అధికారులు రాష్ట్ర సహకార రిజిస్ట్రార్‌కు సమర్పించినట్లు తెలిసింది. ఈ మేరకు ముచ్చవరం సొసైటీలో కల్లూరు సొసైటీలో కొనసాగుతున్న పాయపూర్, ముచ్చవరం, విశ్వనాథపురం ,బాలాజీనగర్, ఓబులరావు బంజరు, యజ్ఞనారాయణపురం గ్రామాలు ఉండనున్నాయి. 2005 కంటే ముందు ఈ గ్రామాలన్నీ యజ్ఞనారాయణపురం సొసైటీలో కొనసాగేవి. సింగిల్ విండో పథకం కింద యజ్ఞనారాయణపురం సొసైటీని



ముచ్చవరం గ్రామ వ్యూ

కల్లూరులో విలీనం చేశారు. జిల్లాలో పెద్ద ప్రాథమిక సంఘాలను విభజించాలనే ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా మండలంలో నూతనంగా ముచ్చవరం సహకార సంఘం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఫలించిన 20 ఏళ్ల కల..

2005లో యజ్ఞనారాయణపురంలో ఉన్న సొసైటీని రద్దు చేసి కల్లూరులో విలీనం చేయటంతో తీవ్ర ఇబ్బందులకు గురైన ఈ ప్రాంత రైతులకు మళ్లీ ముచ్చవరంలో సొసైటీ ఏర్పాటు చేసేందుకు రైతులు కొన్ని నెలల నుండి ప్రయత్నాలు ప్రారంభించారు. ముచ్చవరంలో సొసైటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు వినతులు అందజేశారు. రైతుల కోరిక మేరకు ప్రభుత్వం కూడా పెద్ద సొసైటీలను విభజించాలని ఉద్దేశంతో కొత్త సొసైటీ ఏర్పాటు కానుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కల్లూరు సొసైటీ కార్యాలయం

1,211 సభ్యులతో.. మేలు చేసేలా..

ముచ్చవరం సహకార సంఘంలో 1,211 మంది సభ్యులు ఉండనున్నారు. ఇందులో పాయపూర్‌లో 166, ముచ్చవరంలో 610, విశ్వానాథపురంలో 45, బాలాజీనగర్‌లో 21, ఓబులరావు బంజరులో 9, యజ్ఞనారాయణపురంలో 360 మంది సభ్యులు నూతన సహకార సంఘంలో ఉండనున్నారు. ముచ్చవరం సొసైటీ ఏర్పాటుతో ఈ ప్రాంత రైతులకు మరింత సౌలభ్యం కలుగుతుంది. సహకార రుణాలు, ఎరువులు, విత్తనాలు, మందుల కొనుగోలు, ధాన్యం విక్రయాలకు రైతులకు సౌకర్యవంతంగా ఉంటుంది. కల్లూరులో సొసైటీ ఉండటంతో ప్రతీ దానికి కల్లూరుకు రావాల్సి ఉండటంతో రైతులకు తీవ్ర అసౌకర్యం ఎదురయ్యేది. ముచ్చవరం సొసైటీ ఏర్పాటుతో రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయి.

సొసైటీతో ప్రయోజనం..



మండలంలోని ముచ్చవరంలో కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుతో ఎంతో ప్రయోజనం కలగనుంది. ఈ ప్రాంత రైతులకు ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు తదితర సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ముచ్చవరంలో త్వరలో కో-ఆపరేటివ్ ఏర్పాటు చేయాలి.

– వైకంటి శ్రీనివాసరావు, రైతు, ముచ్చవరం

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..



ఎర్రుపాలెం: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



తల్లాడ: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తల్లాడ: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ అన్నారు. మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పైడిపల్లి రవి, మొక్కా బసవయ్య, వేమిశెట్టి నాగన్న పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

ఎర్రుపాలెం: కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను, బడ్జెట్ ప్రతులను సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి కూడెల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే రీతిలో బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రాజు రాములు, కల్పనాదత్, తాళ్లూరి వెంకటనారాయణ, వీరంకి శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

వేంసూరు: మండల పరిధిలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారథిరెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, మందపాటి సత్యనారాయణరెడ్డిలు మెరిట్ విద్యార్థులకు అందజేసిన నగదు బహుమతిని పాఠశాల సిబ్బంది అందజేశారు. అదేవిధంగా గ్రామపెద్దలు తుమ్మూరు వెంకటరెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహకారంతో గేట్ ఏర్పాటుచేశారు. హెచ్‌ఎం బొంతు శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ బండి కోమలి, పాఠశాల సంక్షేమ కమిటీ చైర్మన్ బండి మురళీధర్ రెడ్డి, సత్తుపల్లి ఏఎంసీ వైస్‌చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, సంజీవరెడ్డి, మందపాటి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

అర్హులకు పథకాలు అందించాలి



మాట్లాడుతున్న వీరభద్రం

కారేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అమలు చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం సింగరేణి మండల కమిటీ సమావేశం బాణోతు బన్సిలాల్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు పండగ కొండయ్య, సూరభాక ధనమ్మ, వై.రవి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, అజ్మీర శోభన్, భూక్యా లక్ష్మణ్, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, బాణోతు కిషన్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థులు



తల్లాడ: పులిగుండాల ప్రాజెక్ట్ వద్ద విద్యార్థులు

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం తల్లాడ అటవీ క్షేత్ర పరిధిలోని పులిగుండాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఝాన్సీ రాణి, సీఎంఓ రాజశేఖర్, ఫారెస్ట్ రేంజర్ ఉమ, పుల్లయ్య, వెంకయ్య, ఖాసీం పాల్గొన్నారు.

వెలుగుమట్ల పార్కులో..

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పీఎం శ్రీ పాఠశాల పథకంలో భాగంగా ఖమ్మంలోని వెలుగుమెట్ల అర్బన్ పార్కును ఫీల్డ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు అడవుల పెంపకం, వైల్డ్ లైఫ్, వివిధ రకాల ఔషధాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, కిరణ్, శ్రీనివాసులు, దొడ్డా వరప్రసాద్, వేదన, సరస్వతి, నరసింహారావు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



వైరారూరల్: ఫీల్డ్ విజిట్‌కు వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేటి నుంచి రాకపోకలు బంద్..

కారేపల్లి: మండల పరిధిలోని గేటురేలకాయపల్లి రైల్వేగేటు మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం నుంచి ఈనెల 15 వరకు పైల్‌తండా, గేటురేలకాయలపల్లి గ్రామాల మధ్య రాకపోకలను నిలిపివేయనున్నట్లు రైల్వే అధికారులు సోమవారం సింగరేణి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు సమాచారం అందించారు. సుమారు 12 రోజుల పాటు, రైల్వేగేటుకు ఇరువైపుల రోడ్డు మరమ్మతులు చేపడుతుండగా ఆయా గ్రామాల ప్రజలు తమ రాకపోకలు మళ్లించుకోవాలని తెలిపారు.

శివాలయంలో అన్నదానం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్‌లో ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో సోమవారం శివలింగానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు రామడుగు గురుబ్రహ్మాచార్యులు, పద్మ, భక్తులు పాల్గొన్నారు.

పద్మశ్రీ రావడంపై హర్షం

సత్తుపల్లిరూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణకు పద్మశ్రీ రావడంపై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దువ్వూరి రమేష్, పల్లెపోగు సత్యనారాయణ ఆధ్వర్యంలో తుమ్మూరు గ్రామంలో సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ కేక్‌కట్ చేశారు. నాయకులు గొళ్లమూడి శ్రీనివాసరావు, పరిగడుపు లక్ష్మణ్, నల్లంటి అశోక్, మారేష్, రాంబాబు, ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: సింగరేణి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో జీఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల 10 డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా మహిళా కార్మికులకు ప్రత్యేక రెస్ట్‌రూం త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సింగరేణి కాలనీ వాసులకు కమ్యూనిటీహాల్, జిమ్, స్విమ్మింగ్ పూల్, సూపర్ బజార్‌లను నిర్మించుటకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సత్తుపల్లి సీహెచ్‌పీలో బంకరులో పాడైపోయిన లిఫ్ట్‌ను నెలరోజుల లోపు బాగు చేయిస్తామని హామీ ఇచ్చి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పర్సనల్ డీజీఎం శివకేశవులు, ఎస్ఓటు జీఎం కోటిరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎం.మల్లికార్జున్, సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్, అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి జె.గట్టయ్య పాల్గొన్నారు.



నాయకులతో సమావేశమైన జీఎం

10న నులిపురుగుల నివారణ దినోత్సవం



ముదిగొండ: మాట్లాడుతున్న అరుణాదేవి

తల్లాడ: ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్ అన్నారు. స్థానిక తహసీల్‌లో సోమవారం జరిగిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వనజ, ఎంపీడీఓ చంద్రమౌళి, వాణిశ్రీ, సిహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

ముదిగొండ: నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంపై తహసీల్దార్ కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణాదేవి మాట్లాడుతూ... ఈనెల 10న 1 నుంచి పదేళ్ల వయస్సు పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, ఎంఈఓ రమణయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికంగా మధిర అభివృద్ధికి సహకరించాలి

మధిర: మధిర నియోజకవర్గ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కోరారు. మధిర మండలం దెందుకూరు సమీపాన ఏర్పాటుచేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. మధిర ప్రాంతాన్ని పారిశ్రామికంగానే కాక అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రమిస్తున్నారని, ఇందులో భాగంగా ఎండపల్లి గుట్ట వద్ద ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే డిప్యూటీ సీఎం వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తరఫున కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో బంక్ యజమాని కల్యాణపు పుల్లారావుతో పాటు డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు, మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావుతో పాటు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా, మల్లాది వాసు, దారా బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ..



నివాళులర్పిస్తున్న నందిని

ఎర్రుపాలెం: మండలంలోని ములుగుమాడు గ్రామంలో సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పర్యటించారు. గ్రామానికి చెందిన పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ తల్లి రామిశెట్టి వజ్రమ్మ దశదిన కర్మకు హాజరైవజ్రమ్మ చిత్రపటానికి నివాళర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాయల విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న వెంకటవీరయ్య

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో సోమవారం డీసీఎంఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు దివంగత రాయల శేషగిరిరావు విగ్రహం నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ... రాయల లేని లోటు పార్టీకి తీరని లోటని, జిల్లాకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్, దిరిశాల దాసురావు, కేతినేని చలపతిరావు, జీవీఆర్, మువ్వా మురళి, ఇంజం కృష్ణార్జున్‌రావు, శేఖర్‌బాబు, శివారెడ్డి, వనిగండ్ల అశోక్, ఉదయ్, ఆదూరి శ్రీను, ముత్తారెడ్డి, రఘు, నాయుడు శ్రీనవాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రతిష్ఠ పూజలు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని అయ్యగారిపేటలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ పూజలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 7న ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 4న శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, 5న యాగశాల ప్రవేశం, క్షీరాధివాసం, నిత్య పూర్ణాహుతి, 6న హోమపూజలు, 7న ఉదయం 11.44 గంటలకు ఆలయ ప్రతిష్ఠ, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్టు కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వసంత పంచమి వేడుకలు

- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- చిన్నారులకు అక్షరాభ్యాసం



మధిరలో..



సత్తుపల్లిటౌన్: సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న తల్లిదండ్రులు

మధిర: వసంతపంచమి వేడుకలు స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని సరస్వతీదేవి రూపంలో అలంకరించగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు, అర్చకులు శ్రీనివాసుల శేషాచార్యులు ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, ప్రత్యేక పూజలు చేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో...

స్థానిక చెరుకుపల్లి వారి వీధిలో, దిడుగుపాడు ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సందర్భంగా వనిత వాసవి క్లబ్, యూత్ క్లబ్, గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు కనుమూరు వెంకటేశ్వరరావు, వనిత క్లబ్ ప్రెసిడెంట్ సముద్రాల కల్యాణి, వేముల లక్ష్మి, పల్లపోతు సుభద్ర కుమారి, శ్రీనివాసరావు భార్గవ్, దాచేపల్లి హర్షవర్ధన్, సతీష్ ఉన్నారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీజ్ఞాన సరస్వతిదేవి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కొడిమెల అప్పారావు, ఊటుకూరు వినోదరావు, కొండపల్లి విజయ్‌కుమార్, మహంకాళి శర్మ, మల్లికార్జున్‌రావు, సత్యనారాయణ, కల్యాణశర్మ, అర్చకుడు కిషోర్‌శర్మ పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె దవాఖానా వైద్యులు వేణు మాధవ్ పిల్లలకు రాగి బిస్కెట్లను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి బుద్దె చిరంజీవి, అంగన్‌వాడీ టీచర్లు మురికిపుడి మణి, మిట్టపల్లి చంద్రకళ, పడిశాల సుజాత, ఏఎస్ఎంలు సుజాత, నర్సమ్మ, ఆయాలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో సరస్వతి దేవి విగ్రహానికి కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: వసంత పంచమి సందర్భంగా పట్టణంలోని కేపీఆర్ పాఠశాల, విశ్వశాంతి పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యాలు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, చిన్ననాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు ఉన్నారు.



చింతకానిలో..



సత్తుపల్లిరూరల్: సరస్వతి వేషధారణలో చిన్నారులు